మార్మోగిన రామనామస్మరణ

- అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ హాజరు

జగిత్యాల: అభయాంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్

జగిత్యాల : శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో చిన్నారులతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జిల్లాలోని ఆలయాల్లో భక్తులు జై శ్రీరామ్ అంటూ రామనామాన్ని జపించారు. జగదాభిరామ.. జానకీరామ అంటూ భక్తిపారవశ్యంలో తన్మయత్వం చెందారు. అయోధ్యలో రామ్ లల్లా కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం నుంచే హనుమాన్, రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానాలు చేపట్టారు. గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి బాల రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించారు.

జగిత్యాల నెట్‌వర్క్, జనవరి 22: జిల్లా కేంద్రంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అరవింద్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం, ధరూర్ క్యాంప్‌లోని శ్రీ కోదండ రామాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల అర్బన్ మండలంలోని తిప్పన్నపేట ఆంజనేయ స్వామి ఆలయంలో దావ వసంత పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో కోదండ రామాలయంలో కల్యాణం నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అహల్య దంపతులు కోదండరామాలయం, శ్రీ భక్తమార్కండేయ దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని శివాలయంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో దీపాలంకరణ చేశారు.

మెట్‌పలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేట్ పక్కన రావిచెట్టు కింద గల హనుమాన్ సన్నిధిలో రెండు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. పట్టణంలోని అభయ హస్త, శ్రీ కోదండ రామాలయాల్లో ఆలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అలాగే సాయిరాం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ దీపారాధన వస్తువులను కాలనీవాసులకు అందజేశారు. వాల్గొండ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, సిరిపూర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయంతోపాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జడ్పీటీసీ సందిరడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ వీర్‌సింగ్ పూజలు చేశారు. సారంగాపూర్ మండలం రేచపల్లి హనుమాన్ ఆలయం, పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణ, తుంగూర్ గ్రామాల్లో ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను తిలకించారు. కీచులాటపల్లి, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేపట్టారు. పెగడపల్లి మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మూర్తులను ఊరేగించారు. వేములకుర్తి గ్రామంలో ప్రొజెక్టర్ ద్వారా ప్రాణప్రతిష్ఠ ఉత్సవాన్ని భక్తులు తిలకించారు. అనంతరం పలు గ్రామాల్లో భక్తులకు ఆలయాల నిర్వాహకులు అన్నదానం చేశారు. వెంకటాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ-లింబక్క దంపతులు కల్యాణం, హోమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేపట్టారు. యూసుఫ్‌నగర్ శ్రీరాముడి పల్లకీ సేవ, శోభాయాత్ర నిర్వహించారు. అయిలాపూర్‌లో జై శ్రీరాం సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం చేపట్టారు. జోగన్‌పల్లి గ్రామంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠను ఎల్‌ఈడీ స్క్రీన్లపై ప్రత్యేక ప్రసారాన్ని వీక్షించారు. చిన్నమెట్‌పల్లిలో జయ్‌రెడ్డి భక్తులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. చింతకుంటలోని రామాలయం, హనుమాన్, శ్రీమల్లికార్జునస్వామి ఆలయాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య ప్రత్యేక పూజలు చేశారు. కొండాపూర్‌లో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కొడిమ్యాల మండలకేంద్రంలో శ్రీరామ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరాముడి, హనుమాన్ విగ్రహాలను రథంపై ఊరేగించారు. నాచుపల్లి, పూడూర్, నమిలకొండ, తిర్మలాపూర్ గ్రామాల్లో శ్రీ రాముడి విగ్రహాలను ఊరేగించారు. నల్లగొండ, తిప్పాయిపల్లి, హిమ్మత్‌రావుపేట, డబ్బుతిమ్మాయిపల్లి, సూరంపేట గ్రామాల్లో అన్నదానం చేశారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లోని పలు ఆలయాల్లో ఉత్సవమూర్తుల శోభాయాత్ర చేపట్టారు. మహిళలు కోలాటం ఆడారు. వెల్లుల్ల, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్, ఆత్మకూర్ గ్రామాల్లోని రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో ఉదయం నగర సంకీర్తనలు చేశారు. జగ్గసాగర్‌లో సీతారామ, లక్ష్మణ, హ నుమాన్ వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు.

ధర్మపురిలో బైక్ ర్యాలీ

ధర్మపురి పట్టణంలోని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పట్టణంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభం కాగా అంబేద్కర్ చౌక్, పటేల్ చౌరస్తా, బ్రాహ్మణ సంఘం భవనం, దేవాలయం వరకు సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తెమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, హిందూ ఐక్యవేదిక నాయకులు, పాల్గొన్నారు.

జగ్గసాగర్‌లో సీతారామ, లక్ష్మణ్, హనుమాన్ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

సారంగాపూర్: పెంబట్ల రాజేశ్వర స్వామి ఆలయంలో వేడుకలను తిలకిస్తున్న ప్రజలు, భక్తులు

కోరుట్ల రూరల్ : వెంకటాపూర్‌లో శ్రీరాముడి కల్యాణంలో పాల్గొన్న ఎంపీపీ తోట నారాయణ

శ్రీరాముడి శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

శ్రీరాముడి శోభాయాత్ర

ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల, జనవరి 22: పట్టణంలో సోమవారం శ్రీరాముడి శోభాయాత్రను నిర్వహించారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శోభాయాత్రను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రారంభించారు. ప్రత్యేక వాహనంలో శ్రీరాముడి ఉత్సవమూర్తులను పుర వీధుల్లో ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. స్థానిక వాసవి కల్యాణ భవనంలో అర్చకుడు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిదులు, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నకు ప్రత్యేక పూజలు

మల్యాల, జనవరి 22: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో అయోధ్యలో రామమందిర విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ పరిధిలో అనువంశిక అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాకార మండప ఆవరణలో వేదికను ఏర్పాటు చేసి సీతారాముల ఉత్సవమూర్తులకు ఆలయ స్థానాచార్యుడు కపీందర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారుతీ స్వామి, ఈవో టంకశాల వెంకటేశం, ప్రధానార్చకుడు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

ధర్మపురి: బైక్ ర్యాలీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

కొప్పుల ఈశ్వర్ పరామర్శ

ధర్మపురి,జనవరి22: మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి జగిత్యాల దవాఖానలో చికిత్స పొందుతున్న నేరెళ్లకు చెందిన జర్నలిస్ట్ అక్కనపల్లి బాబుకుమార్, మామిడిపల్లి సత్తయ్యను సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు ఉన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

సీఐ దామోదర్‌రెడ్డి

మల్యాల, జనవరి 22: మల్యాల సీఐగా దామోదర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ దామోదర్‌రెడ్డిని మల్యాల ఎస్ఐలు తీగల అశోక్, కందుకూరి కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.

కలెక్టర్ కు ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం, జనవరి 22 : తిమ్మాపూర్‌లో శ్రీ వెంకటలక్ష్మీనర్సింహ ఇండస్ట్రీస్ పేరుతో నెలకొల్పిన రైస్ మిల్ నిర్మాణం పూర్తి కాకుండానే డీఎస్‌వో వెంకటేశ్వర్‌రావు, మెట్‌పల్లి సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఉమాపతి 2200ల టన్నుల ధాన్యాన్ని కేటాయించారని తిమ్మాపూర్‌కు చెందిన మాజీ ఉప సర్పంచ్ సునీల్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. డీసీవో, డిప్యూటీ తహసీల్దార్, రైస్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కారును దహనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

మల్యాల, జనవరి 22: బల్వంతాపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్‌కు చెందిన కారును ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దహనం చేశారు. బాధితుడు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ తీగల అశోక్, బ్లూకోల్ట్స్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారన్నారు. కాగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం నక్క అనిల్‌ను ఓదార్చారు. బాధ్యులను వెంటనే గుర్తించాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రాధాన్యమివ్వాలి

- ఇందిరమ్మ ఇండ్లల్లో అవకాశమివ్వాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- పేదలకు రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- మోతెలో జీపీ భవనం ప్రారంభం

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జనవరి 22: ఇందిరమ్మ ఇండ్లలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యం కల్పించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సూచించారు. జగిత్యాల అర్బన్ మండలం మోతెలో ఈజీఎస్ కింద రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వసంతతో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ తొలి ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ ద్వారా ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారికి మొదట ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మోతేలో 1983లో మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు మొదటి వంతెన, 2005-2009లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేసుకున్నామన్నారు. ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించామని గుర్తు చేశారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు రూ.5లక్షలతో ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. గ్రామ పంచాయతీల నిధులు వస్తాయని తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ మహేశ్, సర్పంచ్ స్వప్న -రాజేశ్వర రెడ్డి, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్, డాక్టర్ జగన్ మోహన్ రావు, మండలాఅధ్యక్షుడు సురేందర్ రావు, డీఆర్డీఏ నరేశ్, డీఈ మిలింద్, ఎంపీడీవో శైలజారాణి పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పఢావో

పెగడపల్లి, జనవరి 22 : పెగడపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, ఎస్‌వో సునీత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి రైతు మృతి

పెగడపల్లి, జనవరి 22: నామాపూర్ గ్రామానికి చెందిన రైతు సిలివేరు తిరుపతి (43) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ పేర్కొన్నారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. సోమవారం తిరుపతి తన పొలం దున్నుతుండగా, ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి పడిపోవడంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

భారత్ సంకల్ప యాత్ర

పెగడపల్లి, జనవరి 22: లింగాపూర్‌లో సోమవారం అధికారులు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, సర్పంచ్ ఉప్పు హారిక, ఎంపీటీసీ పూసాల శోభ-తిరుపతి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఈజీఎస్ ఎఫ్ఏ రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలోనే 8 గ్రామాలకు ఎల్లంపల్లి నీళ్లు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, జనవరి 22 : మండలంలోని పోతారం రిజర్వాయర్ నుంచి గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి చేసి పోతారం హిమ్మత్‌రావుపేట, శనివారంపేట, రామ్‌సాగర్, డబ్బుతిమ్మాయిపల్లి నాచుపల్లి గ్రామాలకు ఎల్లంపల్లి నీటిని అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. సోమవారం రామ్‌సాగర్‌లో ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి పింఛన్లు అందిచడంతో పాటు ఆ కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించనునట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ మాధవి-గంగారావు, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితోనే సమర్థవంతమైన సేవలు

అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 22 : వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుకోవడంతోనే సమర్థవంతమైన సేవలందించడం సాధ్యమని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు అన్నారు. జిల్లా సాయుధ దళ పోలీసులకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం అడిషనల్ ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఏఆర్ విభాగం కృషి ఎంతో ఉంటుందన్నారు. ఏఆర్ విభాగాన్ని పటిష్ట పర్చేందుకు ప్రతి సంవత్సరం వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమాన్ని రెండు వారాల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఆర్ఐలు జానీ మియా, వేణు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు.

గ్రామాధ్యక్షుడిగా మారుతి

కోరుట్ల రూరల్, జనవరి 22 : బీఆర్ఎస్ మాదాపూర్ అధ్యక్షుడిగా బయ్యని మారుతిని నియమిస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు ఉమ్మిడి నర్సారెడ్డి, మండల, పట్టణాధ్యక్షులు దారిశెట్టి రాజేశ్, అన్నం అనిల్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి,జనవరి 22: ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో రాజరాజేశ్వరి భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

హద్దురాళ్ల తొలగింపు

కొడిమ్యాల, జనవరి 22 : అప్పారావుపేటలో 397 ఈ సర్వేనంబర్‌లో ఏర్పాటు చేసిన లే అవుట్ హద్దురాళ్లను జగిత్యాల డీఎల్‌పీవో శంకర్ సిబ్బందితో తొలగింపజేశారు. గతంలో అనుమతులు లేకుండా లే అవుట్ హద్దురాళ్లు ఏర్పాటు చేయగా పంచాయతీ కార్యదర్శి తొలగించారు. తిరిగి మళ్లీ పాతడంతో గ్రామానికి చెందిన విండో డైరెక్టర్ బండ నర్సింహారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం డీఎల్‌పీవో సిబ్బందితో కలిసి హద్దురాళ్లను తొలగింపజేశారు. ఎంపీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులున్నారు.

గ్రామ సభలు

కోరుట్ల రూరల్, జనవరి 22 : మండలంలోని అయిలాపూర్, యూసుఫ్‌నగర్, కల్లూరు, పైడిమడుగు, సర్వర్‌పూర్ గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు. 2024-25 లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో చేపట్టే పనులపై చర్చించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో నీరజ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

జగిత్యాల రూరల్, జనవరి22: కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని కావ్య జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగసుధారాణి సోమవారం తెలిపారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థిని వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, పీడీ వినీత్, అజీమ్, ఉపాధ్యాయులు అభినందించారు.

పాలనా సౌలభ్యం కోసమే గ్రామ పంచాయతీలు

ఇబ్రహీంపట్నం : వర్షకొండలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- వర్షకొండ జీపీ భవనం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జనవరి 22 : పాలనా సౌలభ్యం కోసమే నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సోమవారం వర్షకొండలో ఈజీఎస్ కింద రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, వర్షకొండ బస్టాండ్ వద్ద మామిడి సురేశ్‌రెడ్డి-విజయ దంపతులు, నాయక్‌పోడ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమ్రంభీం విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తబస్టాండ్ వద్ద కుమ్రంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ ఏర్పడ్డాక కుమ్రంభీం మ్యూజియాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల, ఎంపీపీ భీమేశ్వరి, జడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్, వార్డు సభ్యులు, నాయకులు, నాయక్‌పోడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ స్వాగత తోరణం ప్రారంభం

కోరుట్ల, జనవరి 22: పట్టణంలోని గంగపేట కాలనీలో ఉన్న పురాతనమైన మహాదేవ స్వామి ఆలయ స్వాగత తోరణాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మహాదేవ స్వామి, కోదండరామాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, వార్డు కౌన్సిలర్లు యాటం పద్మ, జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడు లక్ష్మీనారాయణ, గంధం గంగాధర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గెల్లె గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

మెట్‌పల్లి, జనవరి 22: ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తికి చెందిన లక్ష్మీనారాయణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.50 లక్షల ఎల్‌వోసీని సోమవారం కోరుట్ల శాసనసభ్యుడు డా. కల్వకుంట్ల సంజయ్ మెట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీనారాయణ నిమ్స్‌లో చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయ సహాయ నిధి నుంచి ఎల్‌వోసీ ఇప్పించారు. ఎమ్మెల్యేకు లబ్ధిదారుడు, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథరెడ్డి, సత్యం, రవి పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనం ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, జనవరి 22: చౌలమద్దిలో మహిళా సంఘం కమ్యూనిటీ భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ రుణాలు మహిళలు సద్వినియోగం చేసుకొని వ్యాపారంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ సాయమ్మ, రాంరెడ్డి, మహేశ్, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 22 : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ విభాగం అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ సోమవారం ప్రజావాణి నిర్వహించారు. వివిధ సమస్యలు పరిష్కరించాలంటూ 11 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర, ఆర్డీవోలు నర్సింహమూర్తి, రాజేశ్వర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో రఘువరణ్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.